అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 06 జూలై 2025 పేజీలు : 04

# "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి అద్భుతమైన స్పందన



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

- మంత్రి పయ్యావుల కేశవ్

**విడపనకల్లు, జూలై 05 ప్రభాత వార్త**

రాష్ట్రంలో ఇటీవల ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో నెలకొన్న భయం, అశాంతి తొలగిపోయి, ఒక భరోసా, ప్రశాంతత వస్తోందని ఆయన పేర్కొన్నారు. శనివారం మండలం లోని డోనేకల్లు గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించడంతో పాటు, తమ కుటుంబంలో లబ్ధి పొందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పరిధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామగ్రామాన ఇంటింటికి తిరుగుతున్నారని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రజల్లో ఉన్న భయం, అశాంతి తొలగిపోయి, ఒక భరోసా, ప్రశాంతత వచ్చిందని ఆయన అన్నారు. గతంలో పథకాల లబ్ధిపై ప్రజల్లో సందేహాలు ఉండేవని, ఇప్పుడు నేరుగా తమ సమస్యలను తెలియజేసే వాతావరణం ఏర్పడిందని మంత్రి వెల్లడించారు. డోనేకల్లు గ్రామంలో తాగునీటి పైపులైన్ సమస్యను ప్రస్తావిస్తూ, దీని శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 1015 రోజుల్లో ఈ సమస్యలను ఏ రకంగా పరిష్కరించాలో నివేదిక ఇవ్వాలని సూచించారు. అభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని, సంక్షేమంలో గత ప్రభుత్వంతో పోలిస్తే గణనీయమైన మార్పును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. "గతంలో 220 మందికి అమ్మఒడి లభిస్తే, మా ప్రభుత్వంలో 430 మందికి ఖితల్లికి వందనంఖి అందుతోంది. అంటే సంక్షేమాన్ని రెట్టింపు చేశాం," అని మంత్రి ఉదహరించారు. పెన్షన్ గతంలో రూ. 250 పెంచితే, తమ ప్రభుత్వం రూ. 1,000 పెంచిందని తెలిపారు. అలాగే, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు నిధులు విడుదల చేస్తే అప్పుడే తమ ప్రభుత్వం కూడా విడుదల చేస్తుందని చెప్పారు. ఒకవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో గ్రామంలో రోడ్లను తవ్వి వదిలేశారని, అయితే తమ ప్రభుత్వం జాతీయ రహదారి అయిన అత్యవసరంగా తారురోడ్డును వేయించిందని గుర్తు చేశారు. ఎక్కడ సమస్య ఉందో అక్కడ తమ ప్రభుత్వం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈరోజు గ్రామాల్లో తిరుగుతుంటే ప్రజల నుంచి లభిస్తున్న స్పందన సంతోషాన్ని ఇస్తోందని, ప్రజలు తమపై నమ్మకం చూపిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. "రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ప్రశాంతత, స్వేచ్ఛ లభిస్తుంది," అని మంత్రి అన్నారు. ధాన్యం పండించే జిల్లాల్లో గతంలో నెలల తరబడి బకాయిలు చెల్లించలేదని, అయితే తమ ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం తీసుకున్న 48 గంటలలోపు చెల్లింపులు చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో బర్లీ పొగాకు, మామిడి ధర పడిపోయినప్పుడు వాటిని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని చెప్పారు. ఎక్కడ కష్టాలు, కన్నీళ్లు, బాధలు ఉన్నాయో అక్కడ తమ ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని మంత్రి పయ్యావుల కేశవ్ పునరుద్ఘాటించారు. హంద్రీనీవా ప్రాజెక్టును 100 రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని, ఆ తర్వాత పిల్ల కాలువలు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భైరవానితిప్ప ప్రాజెక్టు పనులను పునః ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ఎంపీ

- కళ్యాణదుర్గం ప్రాంతానికి భైరవానితిప్ప ప్రాజెక్ట్ జీవనాడి ఎమ్మెల్యే సురేంద్రబాబు

వేగంగా పని చేస్తే ఏడాదిలోపే కృష్ణా జలాలతో బీటీపీ నింపొచ్చు.. విప్ కాలువ శ్రీనివాసులు







భూమి పూజ చేస్తున్న దృశ్యం, సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**బ్రహ్మసముద్రం జూలై 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భైరవానితిప్ప ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చారని, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు భైరవానీ తిప్ప ప్రాజెక్టు జీవనాడి లాంటిదని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు.. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా బి.టి.పి కాలువ పునఃప్రారంభ పనులను కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు అధ్యక్షతన భారీ జన సందోహం మధ్య శనివారం ప్రారంభించారు.ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, నియోజకవర్గం నుంచి తరలివచ్చిన పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కొబ్బరికాయ కొట్టి కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాకు ధైర్యం చెప్పడంతోనే పనులు పునఃప్రారంభించడం జరిగింది. ఇక్కడ మా కంపెనీకి శ్రేయస్సు కంటే ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు ముఖ్యం అన్నారు..నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన ప్రతి సారి తప్పకుండా మీ బీటీపీ కాలువ పనులు చేద్దాం అని చెప్పే వారు అని ఎమ్మెల్యే అన్నారు.ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీటీపీ పనులు ప్రారంభించడానికి అంగీకారం తెలపడం మాకు సంతోషం కలిగించింది అన్నారు. రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి అప్పులు చేసి పోగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రైతుల బాధలు, వారి ఇబ్బందులు గుర్తించి నిధులు కేటాయిస్తామని చెప్పడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. రైతులకు పరిహారం ఇవ్వకపోయినా కూడా కాలువ పనులు చేయమని అడుగుతున్నారు అంటే ఇక్కడ నీటి అవసరం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.. రాయలసీమలో ఉన్న నీటి ప్రాజెక్ట్ లపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి నేడు 3800 కోట్లు వెచ్చించి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు చేస్తున్నారు. అది పూర్తయితే మన బీటీపీ ప్రాజెక్ట్ కు అవసరమైన నీళ్లు ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో సాగునీటి సౌకర్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం లో ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతే లక్ష్యంగా భైరవానదిప్ప ప్రాజెక్టు పనులు చేపట్టిందని,, ఈ ప్రాజెక్టు వల్ల కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు.



కార్యక్రమానికి హాజరైన రైతులు కార్యకర్తలు

# కలుషిత నీరు తాగి 10 మందికి అస్వస్థత

-11వ వార్డు తిలక్‌నగర్‌లో ఘటన

-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజా సంఘాల ఆగ్రహం



ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



రంగు మారిన మంచినీళ్లు



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు, జూలై 5 ప్రభాతవార్త**

పట్టణంలోని 11వ వార్డు తిలక్‌నగర్‌లో కలుషిత నీరు తాగి 10 మంది అస్వస్థతకు గురైన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కలుషిత నీరు తాగడం వల్లే తాము అస్వస్థతకు గురయ్యామని బాధితులు గీతమ్మ, భరత్, దీపిక, వనజ, స్వాతి, కళ్యాణి, చిట్టెక్క, బ్రహ్మ, భీమలింగ వాపోయారు. నీరు రంగుమారి, వాసన వస్తున్నాయని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇదిలా వుండగా కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఆయా అవార్డుల కౌన్సిలర్లు అధికారులకు చెప్పినా పెడచెవిన పెట్టడం గమనార్హం.

**సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకుల పరామర్శ :**

విషయం తెలుసుకున్న సిపిఐ, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఎస్ఎండి గౌస్, మహేష్, రామాంజనేయులుయాదవ్, ఈశ్వరయ్య, ప్రసాద్, మారుతిప్రసాద్, జగ్గలి రమేష్, సంచార జాతుల సంఘం నాయకులు శ్రీనివాసులు ఏరియా ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చాలా కాలనీల్లో మున్సిపాలిటీ నీరు రంగు మారి వాసన వస్తున్నాయన్నారు. అయినా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కాలనీవాసులు అస్వస్థతకు గురికావడం జరిగిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్, మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్‌అలీ, ఏఇ సుదర్శన్‌లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ఎంఇ వివరణ :**

ఈ విషయంపై మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్‌అలీని ప్రభాతవార్త వివరణ కోరగా తాను బాధ్యతలు చేపట్టి 10 రోజులు మాత్రమే అయిందని, పరిస్థితిపై ఆరా తీసి చర్యలు తీసుకుంటామని వివరించారు.

# 10న కొత్తచెరువులో సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

- సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పల్లె

**కొత్త చెరువు, జూలై 5, ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల కేంద్రం లో ఈ నెల 10 న ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా కొత్తచెరువు ప్రభుత్వ బాలురు, బాలికల పాఠశాల , ఇంటర్ ,డిగ్రీ కళాశాలను శనివారం జిల్లా అధికారులతో కలిసి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా పేదిక ఏర్పాట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో మాజీమంత్రి చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలను ,ప్రహరీ గోడలను చక్కని రంగులతో అలంకారంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించడానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆర్డిఓ సువర్ణ తో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి సభా నిర్వహణ వేదిక ఏర్పాట్లు, విద్యార్థులు ,తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించే సమావేశ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థులతో ముఖాముఖి, మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహా పంక్తి భోజనం చేసే స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముస్తాబు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో కలిసి ప్రభుత్వ విద్యాసంస్థల ఆవరణ ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉన్న ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ,పారిశుధ్య సిబ్బందికి సూచించారు. అక్కడే ఉన్న విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలని అందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని స్థానిక కూటమి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. కొత్తచెరువులో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మంత్రి నారా లోకేష్ గారితో మెగా పేరెంట్స్ టీచర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పుట్టపర్తి మండలం మామిళ్ళకుంట క్రాస్ వద్ద కూటమి పార్టీల కార్యకర్తలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు ఇన్చార్జి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొంటారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, సామకూటి ఆదినారాయణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి 4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూతనిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి 4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూత నిద్దామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు.

**డ్రాప్ రహిత జిల్లాకై కృషి చేద్దాం : కలెక్టర్ టీఎస్ చేతన్**

శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మెగా పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ కమిటీ), శ4 తల్లికి వందనం ..కార్యక్రమాలపై ఎస్పీ వి.రత్న తో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పి టి ఎం) కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీన నిర్వహించనుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి పీటీఎంకి హాజరుకావాలనీ, ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటారన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తల్లిదండ్రులకు వివరంగా తెలియజేయడం జరుగుతుందనీ, తల్లులకు రంగోలీ, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ తల్లిని కేంద్ర బిందువుగా తీసుకుని, విద్యా వ్యవస్థలో తల్లి పాత్రను ప్రధానంగా హైలైట్ చేయడం జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులు (అల్యూమిని), స్కూల్‌కు సహాయం చేసిన దాతలను కూడా ఆహ్వానించడం జరుగుతుందనీ, మిగతా 4లో....

# వాణిజ్య పన్నుల శాఖలో పారదర్శకంగా బదిలీలు



బదిలీ అయిన జేసీ టి.శేషాద్రి

- జేసీ శేషాద్రి విశాఖపట్నం-2కు బదిలీ
- నూతన జేసీగా ఇందుకూరి హేమ
- శుక్రవారం రాత్రి బదిలీ ఉత్తర్వులు జారీ
- శనివారం రిలీవ్ అయ్యి, సోమవారం జాయిన్ కావాలని ఆదేశాలు
- పారదర్శక బదిలీలపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు, ఉద్యోగులు

**అనంతపురం న్యూటౌన్, జూలై 5 ప్రభాతవార్త**

వాణిజ్య పన్నుల శాఖలో బదిలీలు ముగిశాయి. డీసీటీవో సహా జేసీ వరకు అధికారులను జీరో సర్వీసు కింద, ఏఎస్‌టీవో సహా క్రింద స్థాయి ఉద్యోగులను ఐదేళ్ల సర్వీసు కింద బదిలీ చేస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జాయింట్ కమిషనర్ (జేసీ)గా పనిచేస్తున్న టి.శేషాద్రిని విశాఖపట్నం-2 జేసీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయవాడ-2 జేసీగా పనిచేస్తున్న ఇందుకూరి హేమను బదిలీ చేశారు. అలాగే డిప్యూటీ కమిషనర్ (డీసీ)గా పనిచేస్తున్న అంబటి మురళీమోహన్‌ను కర్నూల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయనగరం డీసీగా పనిచేస్తున్న పి.భాస్కరవల్లిను బదిలీ చేశారు.

**సీటీవోల బదిలీలు :**

అలాగే తాడిపత్రి సర్కిల్ సీటీవోగా పనిచేస్తున్న గుజ్జల సురేంద్రరెడ్డిను హిందూపురం సర్కిల్‌కు, గుంతకల్లు సర్కిల్ సీటీవోగా పనిచేస్తున్న సి.గోపిచంద్‌ను నెల్లూరు-2 సర్కిల్‌కు, అనంతపురం సర్కిల్-1 సీటీవోగా పనిచేస్తున్న షేక్ సోనియతారను తాడిపత్రి సర్కిల్‌కు బదిలీ చేశారు. అలాగే మదనపల్లి సీటీవోగా పనిచేస్తున్న మౌనికను అనంతపురం సర్కిల్-1కు బదిలీ చేశారు. అలాగే అనంతపురం-2 సర్కిల్ సీటీవోగా పనిచేస్తున్న పి.నరసింహులును నెల్లూరు డివిజన్ మార్కాపురం సర్కిల్‌కు బదిలీ చేశారు. కాకినాడ డివిజన్‌లోని పెద్దాపురం సీటీవోగా పనిచేస్తున్న కూన నరేష్‌ను అనంతపురం సర్కిల్-2కు బదిలీ చేశారు. కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జ్ సీటీవోగా పనిచేస్తున్న డీసీటీవో హరినాథ్‌ను హిందూపురం సర్కిల్ డీసీటీవోగా బదిలీ చేశారు. అలాగే నంద్యాలలో సీటీవోగా పనిచేస్తున్న మిగతా 4లో....

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

- భైరవానితిప్ప ప్రాజెక్టు పనులు ఘనంగా పునః ప్రారంభం
- వెస్ట్ కోడిపల్లి బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్







**అనంతపురం, జులై 5, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ శాసనసభ్యుడు ఆమిలినేని సురేంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి వద్ద శనివారం భైరవానీ తిప్ప ప్రాజెక్టు (బి. టి. పి) కాలువ పనులను పునః ప్రారంభం కావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజల్లో ఆశలు చిగురించాయి. ఈ సందర్భంగా వెస్ట్ కోడి పల్లి లో జరిగిన సభ గ్రాండ్ సక్సెస్ అయింది. సభలో ఎమ్మెల్యే సురేంద్ర బాబుతోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, హంద్రీ నీవా ఎస్.ఈ. స్వరూప్ కుమార్ తదితర అధికారులు, నాయకులు ఎక్కువగా హాజరయ్యారు. ఈ సభకు భారీ ఎత్తున జనం రావడంతో , సభలో నేతల ప్రసంగాలకు మంచి స్పందన రావడంతో సభ సక్సెస్ అయింది. ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం కింద చెర్లోపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణము, హంద్రీ నీవా కాలువ పనులు లాంటి సాహసోపేతమైన ఎన్నో నిర్మాణాలను తక్కువ కాలంలో పూర్తి చేసిన సంస్థగా ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థకు పేరుంది.బీటీపీ ప్రాజెక్టు కాలువ పనులను ఆ సంస్థ చేపడుతుండటం, ఎమ్మెల్యే సురేంద్రబాబు అండదండలు ఉండడంతో నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేస్తారని రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయింది. ఏడాది కాలంలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో రహదారి నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో వసతులు, వాటర్ ప్లాంట్లు నిర్మాణం, కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణం, కొత్త కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణాలకు ప్రయత్నాలు, తదితర అభివృద్ధి పనులతో పాటు కళ్యాణ్ దుర్గం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు తెలుస్తోంది.. ఇదే సమయంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ ప్రజల్లో కాంతులు చూడాలని పట్టుదలతో బీడీపీ ప్రాజెక్టు పనులను ఎలాగైనా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబు విశ్వ ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. అందులో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రులు, ఉన్నతాధికారులకు మిగతా 4లో....

# విద్యార్థులకు లక్ష విరాళం



శ్రీనివాస రావును ఆహ్వానిస్తున్న ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు

**హిందూపురం జులై 05 ప్రభాతవార్త**

హిందూపురం ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన జరగనున్న గౌడ విద్యార్థుల ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవానికి ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు శనివారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావును పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తరపున ఈడిగ గౌడ విద్యార్థుల కోసం లక్ష రూపాయలు ఎమ్మెల్యే బాలకృష్ణ తరపున శ్రీనివాసరావు నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ద్విచక్ర వాహనం చోరీ

**హిందూపురం జులై 05 ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్తున్న వ్యక్తి

హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం రిటైర్డ్ ఏఎస్ఐ రామలింగప్ప ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేశాడు. ఏఎస్ఐ రామలింగప్ప బట్టల దుకాణం ముందు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి ఉండగా దండగుడు మరొక తాళం చెవితో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశాడు. ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిన వ్యక్తి ముఖానికి మాస్కు ధరించి ఉన్నాడు ద్విచక్ర వాహనం చోరీ దృశ్యాలు అక్కడ ఉన్న దుకాణంలోని సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**హిందూపురం టౌన్ జులై 05 ప్రభాతవార్త**




హిందూపురం నుంచి రోగులను తరలిస్తున్న బస్సు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం హిందూపురం నుండి 50 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మంది కంటి పరీక్షలు చేయగా మిగిలిన 20 మందికి అత్యాధునిక కంటి శాస్త్ర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. రోగులకు ఉచిత రవాణా సౌకర్యంతో పాటు భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కళ్యాణ్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, నేత్ర వైద్యాధికారి సుబ్బారావు, డాక్టర్ ఆదినారాయణ, సభ్యులు అరుణ్ కుమార్, శివయ్య, ఓబుల కొండయ్య, నాగన్న, పవిత్ర, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

**హిందూపురం టౌన్ జులై 05 ప్రభాతవార్త**



నాయకులతో సమావేశమైన వేణురెడ్డి.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఈనెల 8వ తేదీన ఘనంగా నిర్వహిద్దామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ముఖ్యనేత వేణురెడ్డి నాయకులకు సూచించారు. జయంతి వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేణురెడ్డి నాయకులకు పలుసూచనలుచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతికి స్థలపరిశీలన

**హిందూపురం టౌన్ జులై 05 ప్రభాతవార్త**



స్థలాన్ని పరిశీలిస్తున్న వేణుగోపాల్ రెడ్డి

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఈనెల 8వ తేదీన నిర్వహించేందుకు వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త ముఖ్య నాయకుడు కొండూరు వేణుగోపాల్ రెడ్డి శనివారం హిందూపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో స్థలాన్ని పరిశీలించారు. వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కొండూరు వేణుగోపాల్ రెడ్డి నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి హనుమంత్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సంతే కొండాపురంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికతనిఖీ

**బ్రహ్మసముద్రం జూలై 5 ప్రభాతవార్త**



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న దృశ్యం

సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు కోనాపురం సుగేపల్లి గ్రామములలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి శివశంకర్ పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. గ్రామములో పారిశుద్ధ్య పనులపై కొన్ని సూచనలు చేయడమైనది. గ్రామస్తుల నుంచి పారిశుద్ధ్య పనుల ఏర్పాట్లపై ఆరా తీశారు. గ్రామములో మురుగునీటి వ్యవస్థ మీద ఆయన కొన్ని సూచనలు చేసి వ్యక్తిగత సోక్ పిట్లు వెంటనే చేపట్టవలసినదిగా ఆదేశించారు ఈ కార్యక్రమంలో పిఒపిఆర్డి రంగనాయకులు పంచాయతీ కార్యదర్శి అనిత సర్పంచ్ వనిత మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అభ్యర్థుల జాబితా విడుదల

**గుత్తి, జూలై 5 ప్రభాతవార్త**

మండలంలోని బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనగానదొడ్డి గ్రామంలో ఖాళీగా వున్న ఆశా వర్కర్ పోస్ట్ భర్తీకై అర్హుల జాబితాను విడుదల చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఏడు మంది దరఖాస్తు చేసుకోగా వారిలో ముగ్గురిని అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వివరాలను పిహెచ్‌సిలో ప్రదర్శనకు వుంచామన్నారు. ఏవైనా అభ్యంతరాలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# నాటు సారా తయారీకి పాల్పడిన వాళ్లకి కఠిన చర్యలు తప్పవు



నాటు సారా పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎక్సైంజ్ అధికారులు

**కళ్యాణదుర్గం రూరల్ జూలై 5 ప్రభాతవార్త**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి అనంతపురం జిల్లా అయిన పి.నాగమద్దయ్య , ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అయిన చంద్రశేఖర్ రెడ్డి, అనంతపురంజిల్లా ప్రొహిబిషన్అండ్ఎక్సైజ్ సూపర్ండెంట్, రామమోహన్ రెడ్డి మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్ండెంట్, ఎన్ఫోర్స్మెంట్ అనంతపురం యం.శ్రీరామ్‌తో కలిసి కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెళుగుప్ప మండలంలోని బెళుగుప్ప గ్రామంలో నవోదయం 2.వీలో బాగంగా నాటుసారా నిర్మూలనా కార్యక్రమం గురించి శనివారం రోజున ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో బాగంగా ఎవరయినా అక్రమంగా నాటు సారా తయారు చేసినా, అమ్మినా, నిల్వ ఉంచినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా నాటుసారా తయారీకి బెల్లం అమ్మినా కూడా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమయితే పిడి యాక్ట్ నమోదు చేసి అక్రమంగా నాటు తయారీకి పాల్పడిన వారికి జైలుకి పంపుతామని తెలిపారు. నాటుసారా సేవించడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని కుటుంబ వ్యవస్త చిన్నబిన్నమవుతుందని తెలిపారు. తదుపరి కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ను తనిఖీ చేసి స్టేషన్లో రికార్డులను పరిశీలించి కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కర్ణాటక రాష్ట్రంతో సరిహద్దును కలిగి ఉండడం వలన కర్ణాటక మద్యం అక్రమంగా రాష్ట్రంలోనికి ప్రవేశించకుండా నిరంతరం గట్టి నిఘా ఉంచాలని కర్ణాటక మద్యం అక్రమంగా రాష్ట్రంలోనికి ప్రవేశించకుండా నిరంతరం గట్టి నిఘా ఉంచి సరిహద్దులో నిరంతరం దాడులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ సోమశేఖర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం, జయనాథరెడ్డి డీటీఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సుధాకర్ , శంకర్ నారాయణ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు కళ్యాణదుర్గం వారు వారి వారి సిబ్బంది ఇమ్రాన్ హెడ్ కానిస్టేబుల్స్, ఎం నరసరాజు, ప్రతాప్ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈనెల 8న కంబదూరులో గ్రామసభ

**కంబదూరు, జూలై 05 , ప్రభాతవార్త**

కంబదూరు పరిసర ప్రాంతాలలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు . ఈ మేరకు భూ సేకరణలో భాగంగా రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈనెల 8 వ తేదీన అనగా మంగళవారం రోజున కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం 1 పరిధిలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు శనివారం మండల తహశీల్దార్ బాలకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల రైతులు సంబంధిత భూపత్రాలతో గ్రామ సభకు హాజరుకావాలని రెవెన్యూ అధికారులు సూచించారు.

# శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 05, ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న సీఐ యువరాజ్, ప్రిన్సిపల్ పిలిఫ్ కుమార్

కళ్యాణదుర్గం పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ ని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో పట్టణ సీఐ యువరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినాదంతో పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ యువరాజ్ తో కలిసి ప్రిన్సిపల్ పిలిప్ కుమార్, తిప్పారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫ్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జ్, ఉపాధ్యాయులు, పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి -ఎస్ఎఫ్ఐ

**రాయదుర్గం జూలై 05 ప్రభాతవార్త**

హీరేహాళ్ మండలం మలపనగుడి, రాయదుర్గం పట్టణం ప్రభుత్వ బాలుర పాఠశాల. ఉర్దూ పాఠశాలకులతోపాటు రాయదుర్గం తాలూక వ్యాప్తంగాఉన్న 345 ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ ప్రభుత్వన్ని కోరారు శనివారం రాయదుర్గం వచ్చిన విద్యా పరిశోధకులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గానికి తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు తాలూక వ్యాప్తంగా ఐదు మండలాల్లో ఇప్పటికీ 345 పోస్టులు ఖాళీ ఉన్నట్లు అధికారులు గుర్తిచారని చెప్పారు. అదేవిధంగా ఉపాధ్యాయులు లేక సక్రమంగా విద్యార్థులకు చదువుల అందక తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ఉపాధ్యాయులు లేని కొరత వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గుర్తించి ఆయా గ్రామాలకు తక్షణమే ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థిని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలనికోరారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఐ నిరసన

**కంబదూరు, జూలై 05, ప్రభాతవార్త**




నిరసన చేస్తున్న సిపిఐ మహిళా నేతలు

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించి ,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కంబదూరు మండల కేంద్రంలో శనివారం సిపిఐ మండల మహిళానాయకురాలు నాగమణి ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం ప్రజలను దారుణంగా మోషగించడమే అని పేర్కొన్నారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేసేందుకు విద్యుత్ బిల్లులు చెల్లించే ఆఫీస్ వద్దకు వెళ్లగా అధికారులు తాళం వేయడంతో వినతిపత్రాన్ని వారు తలుపుకు అంటించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**చిలమత్తూరు. జూలై 5 ప్రభాతవార్త**

కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే నూతన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఈనెల 9న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చిలమత్తూరు మండలంలోని అన్ని పరిశ్రమలు, బ్యాంకులు, కార్యాలయాల్లో సమ్మె నోటీసులు అందచేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణం నిలిపివేయాలని, అంగన్‌వాడీ, ఆశా, 108, 104, సమగ్ర శిక్ష వంటి స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు, పెన్షన్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన పనిగంటలను తగ్గించాలి, మహిళల రాత్రి షిఫ్ట్ విధులను నిలిపివేయాలని, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్ర, ఫిరంగి ప్రవీణ్‌కుమార్, రమేష్, సదాశివరెడ్డి, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాలుగు థియేటర్ల స్వర్ణోత్సవం ..

- అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లకు 50 ఏళ్లు
- కుటుంబసభ్యుల సమక్షంలో అంబరాన్నంటిన సంబరాలు








గంగా గౌరి థియేటర్ యజమాన్యం కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యాలు

**అనంతపురం, జూలై 5,(ప్రభాతవార్త బ్యూరో)**

ఇప్పటి రోజుల్లో ఒక్క సింగిల్ స్క్రీన్ థియేటర్ నడిపించడమే చాలా కష్టం అవుతోంది. అయితే అన్నీ మల్టీప్లెక్సులకు ఇచ్చేయడం, లేదా కొన్నింటిని కళ్యాణమండపాలగా మార్చేయడం తప్పనిసరిగా మారుతోంది. అలాంటి తరుణంలో కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని, సినీ కళామతల్లికి సేవచేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లు ఇప్పటికి 50 ఏళ్ల పూర్తిచేసుకున్నాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో థియేటర్ల ఆవరణలో కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ నాలుగు థియేటర్లను స్థాపించి ఇప్పటికి అర్ధ శతాబ్దం గడిచింది. నాటి నుంచి నేటి వరకు పట్టణవాసుల ఆదరాభిమానాలతోఈ థియేటర్లన్నీ విజయవంతంగా నడుస్తున్నాయని వీటి వ్యవస్థాపకులు ఎస్. వెంకట నారాయణ రెడ్డి, ఎస్. ఒన్నూరు రెడ్డి, ఎస్. చిన్నవెంకటరెడ్డి, ఎస్. సీతారామిరెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి తెలిపారు. ముందుగా తమ తండ్రి సానె పెద్ద వీరారెడ్డి 1971లో ఈ భూమిని కొనడంతో ఆపటు గౌరి సినీ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా ఆర్థికంగా సహకరించారని అన్నదమ్ములు ఆరుగురు చెప్పారు. తమ థియటేర్లు 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ, "1975 జులై 4వ తేదీన 980 సీట్ల సామర్థం, 70 ఎంఎం స్క్రీన్, విభిన్నమైన ర్యాంప్ నిర్మాణంతో గౌరి థియేటర్ ప్రారంభమైంది. 590 సీట్ల సామర్థంతో ఉన్న గంగా థియేటర్‌ను 1981 జులై 16న ప్రారంభించారు. 700 సీట్ల సామర్థం ఉన్న గాయత్రి థియేటర్‌ను 1987 డిసెంబర్ 25న, 313 సీట్ల సామర్థం ఉన్న గౌతమి థియేటర్‌ను 1997 మే 2న ప్రారంభించాం. ఇప్పుడు ఈ నాలుగు థియేటర్లు కేవలం అనంతపురం పట్టణంలోనే కాక రాయలసీమ వాసులందరికీ సుపరిచితం. ఇవి వినోద రంగంలో సరికొత్త ప్రమాణాలను స్థాపించాయి. ఎప్పటికప్పుడు చిత్ర ప్రదర్శన రంగంలో వస్తున్న ఆధునిక మార్పులన్నింటికీ ఈ థియేటర్లలో స్థానం కల్పించాం. దాంతో ఇది సినీ వీక్షణ అనుభవాన్ని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంది. ఎత్తులో ఉండి చూసేందుకు వీలుగా బాల్కనీ సీటింగ్, తర్వాత పెద్ద సినిమాలు సుఖంగా చూసేందుకు పుష్ బ్యాక్ సీట్లు, డీటీఎస్ డాల్బీ సౌండ్ సిస్టమ్‌తో అత్యాధునిక శబ్ద నాణ్యత అందించాం. రాయలసీమ ఎండలతో ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఎయిర్ కూలింగ్ సిస్టంలను కూడా ప్రవేశపెట్టాం. ఇక ఇక్కడి క్యాంటీన్లలో సినిమా అనుభవాన్ని ఏమాత్రం మిస్ కాకుండానే మంచి తాజా ఆహార పదార్థాలు అందుబాటు ధరల్లో పెట్టాం. ఇప్పటి వరకు ఈ థియేటర్లలో దాదాపు 250 సినిమాలు వంద రోజుల చొప్పున ఆడాయి. ఇలా రాయలసీమ వాసులందరికీ వినోదాన్ని పంచుతూ ఎప్పటికప్పుడు సరికొత్త సినీ వీక్షణ అనుభవాన్ని వారికి అందిస్తూ వారి ఆదరాభిమానాలతో మరో 50 ఏళ్లు కూడా ఇలాగే గడవాలని కోరుకుంటున్నాం" అని అన్నదమ్ములు తెలిపారు.

# పాలనా దక్షత కలిగిన నాయకుడు పెద్దాయన

## -ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రభుత్వ ఏడాది పాలనను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, జూలై 5 ప్రభాతవార్త**

పాలనా దక్షిత కలిగిన నాయకుడు పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే గుమ్మనూరుజయరాం అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలోభాగంగా శనివారం మండల పరిధిలోని జి.కొట్టాలగ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తోందన్నారు. పెన్షన్లను 3 వేల నుండి 4 వేలకు పెంచి ఇస్తుండడంతో అవ్వా, తాతల ముఖాల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ప్రధానంగా తల్లికి వందనం ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంత మందికి వర్తింప చేయడం జరుగుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తూ చంద్రబాబునాయుడు ప్రజా రంజిత పాలనను అందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, జెడ్‌పిటిసి కదిరప్ప, మండల అధ్యక్షులు బండారు రామన్నచౌదరి, కెసి హరికుమార్, నాయకులు ఫజులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోండి - జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి, జూలై 05, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు సాంకేతిక నైపుణ్యతలు పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలలో గొడవలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు అందించాలన్నారు. జిల్లాలో మొహరం వేడుకలు జరుగుతున్న వేళ ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరూ బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి లెదర్ బ్యాగు కిట్టులను ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్.ఐ. వలి ,సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కొరకు ఆర్టీసి కార్మికుల నిరసన

**గుత్తి, జూలై 5 ప్రభాతవార్త**



కార్మికులు ఆందోళన చేస్తున్న దృశ్యం

తమ న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం తెల్లవారుజామున కార్మికులు డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసిలో పదోన్నతులు కల్పించాలని, విఆర్‌సి బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పికె రాముడు, గంగేశ్వర్, హసేన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో భైరవానతిప్ప ప్రాజెక్టు కాలువ పనులు శనివారం పునః ప్రారంభం దృశ్యాలు..













04ATP13_04ATP13.qxd 05-07-2025 PM 10:58 Page 1



# మైనార్టీల పక్షపాతి చంద్రబాబు..

- విదేశీ విద్య పునరుద్దరణకు కృషి చేస్తా.
- టిడ్కో గృహాలను శిథిలావస్థకు చేర్చిన ఘనత జగన్‌ది
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట




ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, ఎమ్మెల్యేకు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

**కదిరి, జూలై 5 (ప్రభాతవార్త)**

ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీతోనే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలో 29వ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కరపత్రాలను ప్రజలకు అందించి అక్కడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ఉండే అధికారులకు ఆదేశించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలు అత్యధిక జనాభా ఉన్న ప్రాంతం కదిరి అని మైనార్టీలు అభివృద్ధి సంక్షేమం అందుతోందంటే తెలుగుదేశం పార్టీతోనే అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జిల్లాలో ఎక్కడా లేని విధంగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 450 రుణాలు మంజూరు చేయించామని, అదనంగా ఈదీతో మాట్లాడి 350 రుణాలు తీసుకొచ్చి అర్హులైన ప్రతి ఒక్క మైనార్టీకి మంజూరు చేయిస్తానన్నారు. ఇమామ్, మౌజాంలకు గౌరవ వేతనం ఇవ్వడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఇమామ్, మౌజాంలకు సొంతింటి నిర్మించి ఇస్తామని, స్థలం లేకున్నా ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తామని, త్వరలో పక్కా గృహాలను చేపట్టి మంజూరు చేసుకోవాలని కోరారు. ముస్లిం మైనార్టీల విదేశీ విద్యను గతంలో రాజశేఖరరెడ్డి కేంద్రానికి కొంత మొత్తం నిధులు చెల్లించకుండా కుంటున పడేశారని, ఆ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరించి మైనార్టీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించడానికి రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నారు. వైఎస్ పాలనలో మున్సిపాలిటీలో నిధులు ఇవ్వకుండా చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించకుండా అప్పటి ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించారని, అధికార దర్పం చూపించి అక్రమాలకు తెర లేపారన్నారు. జగనన్న కాలనీల పేరుతో ఇంటి పట్టాలు ఇస్తామన్నారని తప్పా పేదలకు అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారని, రప్పారప్పా అని కార్యకర్తలు మాట్లాడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఏదైనా పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఏ ఇంటికి వెళ్లినా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ రూ.2వేల నుంచి 3 వేలకు పెంచేందుకు ఐదు సంవత్సరాల కాలం పట్టిందని, చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేల పెన్షన్ పెంచుతూ పెంచి రూ.7వేలను లబ్ధిదారులకు అందజేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నా అందరికీ వర్తింపచేశామని రూ.15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వందకు వంద శాతం కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందని పలువురు ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దిల్దారున్నీసా బహారుద్దీన్, వైస్ చైర్మన్ సుధాకర్, రాజశేఖర్ ఆచారి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు ఆల్ఫా ముస్తఫా, కొలిమి జీలాన్, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న కాలవ

**రాయదుర్గం జులై 05ప్రభాతవార్త**

విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 6వ, 9వ వార్డుల పరిధిలో తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సాయం పొందిన తల్లులు శనివారం ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి "కృతజ్ఞతాభి వందనం" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత ప్రమాణాలతో జాతీయస్థాయిలో గుర్తింపు అందుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మెరుగుపరచడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. అందులో భాగంగా విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రాయదుర్గం నియోజకవర్గంలో 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు తీసుకురావడానికి తాను చాలా కష్టపడాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపే నియోజకవర్గంలో 27 ఉన్నత పాఠశాలలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. వీటితోపాటు ప్రైమరీ మోడల్ స్కూల్స్ కూడా మంజూరు చేశారు అన్నారు. తమ పిల్లలను పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతోనే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. రాయదుర్గం పట్టణ పరిధిలో గత వైకాపా ప్రభుత్వంలో 3812 మంది విద్యార్థులకు నాలుగు కోట్ల 95 లక్షల రూపాయలు అమ్మఒడి కింద మంజూరు చేశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇదే రాయదుర్గంలో 8481 మంది విద్యార్థులకు రూ.11.02 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రతి కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.13వేలు చొప్పున వారి తల్లుల అకౌంట్లో జమ చేశామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల్లోకి వెళ్లినప్పుడు ప్రతి చోట పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారానరు. పేదలు, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఆ వర్గాలకు నేరుగా చేరుతుండటం ఎంతో ఆనందంగా ఉన్నారు. తమ పిల్లలు ఎలా చదువుతున్నారో నేరుగా సంబంధిత ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి తెలుసుకోటానికి వీలుగా ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని తమ పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపరుచుకోటానికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మీ అండదండలు ఎప్పుడు ఉండాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం, పోరాళ్ల గౌరీ, బండి చిన్న గాజుల వెంకటేశులు, ప్రశాంతి,పద్మ, సుమలత,ఇనాయత్, బుదురు తిప్పేస్వమి పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద ఉద్ధృతి..!

- 22 క్రస్టు గేట్ల ద్వారా దిగువకు 1,17,284 క్యూసెక్కుల నీరు
- జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం 77.031 టీఎంసీలు
-ఎగువ నుండి జలాశయంలోకి చేరుతున్న 93.216 క్యూసెక్కుల నీరు



22 క్రస్టు గేట్ల ద్వారా నీటిని నదిలోకి విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త**

కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయానికి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. శనివారం ఎగువ ప్రాంతం నుంచి 93,216 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో డ్యాం అధికారులు 22 క్రస్టుగేట్లద్వారా 1,17,284 క్యూసెక్కుల నీటిని దిగువకు నదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ట నీటిసామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 77.031 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. డ్యాంకు వరద ఉద్ధృతి ప్రారంభమైనప్పటి నుండి శనివారం రోజే అత్యధికంగా నీటిని దిగువకు నదిలోకి విడుదల చేస్తున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని డ్యాం అధికారులు సూచిస్తున్నారు. జలాశయం క్రస్టు గేట్లు బలహీనంగా ఉండి కొన్ని గేట్లను మార్చాల్సి ఉండటం, గత ఏడాది 17వ గేటు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జలాశయం భద్రత దృష్ట్య కేంద్రానికి చెందిన జలవనరుల నిపుణులు ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి జలాశయంలో నీటిని నిల్వ చేయవద్దని సూచనలు జారీ చేశారు. ఎగువన భారీ వర్షాల కారణంగా జలాశయంలోకి పుష్కలంగా నీరు వచ్చి చేరుతున్నా జలాశయం నీటి మట్టం 80 టీఎంసీలు దాటకుండా డ్యాం అధికారులు జాగ్రత్తలు తీసుకొంటున్నారు. కాగా డ్యాం నీటితో నిండు కుండాల కనిపిస్తూ రాత్రి సమయంలో రంగు రంగుల విద్యుత్ దీపకాంతులు విరజిమ్ముతుండటంతో డ్యాం అందాలను చూడటానికి క్రమేనా పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది.

# పి 4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూతనిద్దాం

**మొదటిపేజీ తరువాయి...** ప్రతి పాఠశాల స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కమిటీలు ఇన్విటేషన్ కమిటీ (విద్యార్థులు స్వయంగా తల్లిదండ్రులను ఆహ్వానిస్తారు),పార్కింగ్ కమిటీ (పాఠశాల పరిసరాలలో వాహనాల ఏర్పాటు కోసం) ...లాంటి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్ తదితర అధికారులు కార్యక్రమానికి తమ పూర్తి సహకారాన్ని అందిస్తారన్నారు. ఎంపీలు, ఎంఎల్ఏలు తదితర ప్రజా ప్రతినిధులు తమ తమ నియోజకవర్గాల్లో ఆ రోజు కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మన జిల్లాలోని కొత్తచెరువులో జరగనున్నట్లు తెలియజేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా 1వ తరగతిలో 20,789 మంది విద్యార్థుల నమోదు అయ్యారనీ, ఆరవ తరగతిలో 24 వేల మంది నమోదు అయినట్లు తెలియజేశారు. ఆడిట్ కై విద్యార్థుల ఆధార్, ఫోటోలు యుడైస్ లో వివరాలు ఖచ్చితంగా లింక్ చేయాలని, డ్రాప్ అవుట్స్ నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "పి 4" (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా సామాజిక భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మాత్రమే భాగస్వాములు కాదు, మార్గదర్శులుగా కీలకపాత్ర పోషిస్తారు. ZeroPoverty.com" పోర్టల్ ద్వారా ప్రజలు భాగస్వాములు కావచ్చు అన్నారు. చదువు పూర్తిచేసిన వ్యక్తులు - గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులు, నిపుణులు - తమ నాలెడ్జ్, స్కిల్స్ లేదా ఆర్థిక సహకారం ద్వారా బంగారు కుటుంబాలనుఆదుకోవచ్చన్నారు. ప్రతిమార్గదర్శికి ప్రొఫైల్ ఉంటుంది. జిల్లాలోఉన్న పూర్వవిద్యార్థులు, ఇతర పట్టణాల్లో స్థిరపడినవారు కూడా తమ ఊరిలో ఉన్న కుటుంబాలకు మార్గదర్శకులు కావచ్చు అని తెలియజేశారు.జిల్లాలో ఇప్పటివరకు 14,703 ఫిర్యాదులు అందాయని, అందులో 10,803 ఫిర్యాదులను పరిష్కరించామని మిగిలిన 3,900 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామన్నారు. **జిల్లాఎస్పీ వి.రత్నమాట్లాడుతూ..** పిటిఎం కార్యక్రమానికి అన్ని మండలాల్లో పోలీస్‌శాఖ సహకారంతో భద్రతాఏర్పాట్లుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖలో పారదర్శకంగా బదిలీలు

**మొదటిపేజీ తరువాయి...**సుజితను కళ్యాణదుర్గం సీటీవోగా బదిలీ చేశారు. గుంతకల్లు సీటీవోగా ఇంకా ఎవరిని బదిలీ చేయకపోవడంతో ఆ పోస్టు ఖాళీగానే వుంది.


**డీఎస్‌టీవోల బదిలీలు :** అలాగే తాడిపత్రి సీటీవో కార్యాలయంలో డీఎస్‌టీవోగా పనిచేస్తున్న బార్ల శ్రీనివాస్‌ను హిందూపురం సర్కిల్‌కు, పుట్టపర్తి సర్కిల్‌లో పనిచేస్తూ ఇన్‌చార్జ్ సీటీవోగా పనిచేస్తున్న డి.శ్రీనివాసులరెడ్డిను కడప-1 సర్కిల్‌కు, అనంతపురం సర్కిల్-2లో పనిచేస్తున్న బి.మోహన్‌కుమార్‌ను అనంతపురంసర్కిల్-1కు, అనంతపురం సర్కిల్-2లో పనిచేస్తున్న కె.సుజాతను అనంతపురం సర్కిల్-1కు, అనంతపురం సర్కిల్-1లో పనిచేస్తున్న కె.జి.వెంకట రమణను ఆదోనికి బదిలీచేశారు. పుట్టపర్తి సర్కిల్‌లోపనిచేస్తున్న ఎం.సురేష్‌కుమార్‌ను కళ్యాణదు ర్గం సర్కిల్‌కు, కళ్యాణదుర్గం సర్కిల్‌లో పనిచేస్తున్న బి.సుదర్శనంను నంద్యాల-1కు, అనంతపురం సర్కిల్-1లో పనిచేస్తున్న ఎం.శ్రీనివాసులను అనంతపురం సర్కిల్-2కు బదిలీ చేశారు. అలాగే నంద్యాల-2 సర్కిల్‌లో పనిచేస్తున్న బి.వి.ప్రభాకర్‌రెడ్డిను హిందూపురం సర్కిల్‌కు, కర్నూల్-3 సర్కిల్‌లో పనిచేస్తున్న ఎం.అమరనాథ్‌రెడ్డిను తాడిపత్రి సర్కిల్‌కు, చిత్తూరు-1 సర్కిల్‌లో పనిచేస్తున్న సి.శ్రీనివాసులును తాడిపత్రి సర్కిల్‌కు, చిత్తూరు-2 సర్కిల్‌లో పనిచేస్తున్న జి.శివమోహన్‌రెడ్డిను కళ్యాణదుర్గం సర్కిల్‌కు, తిరుపతి సర్కిల్-2లో పనిచేస్తున మేకల శ్రీనివాసులను గుంతకల్లు సర్కిల్‌కు బదిలీ చేశారు.

**ఏసీటీవోల బదిలీలు :** అనంతపురం సర్కిల్-2లో పనిచేస్తున్న ఏసీటీవో కె.సుధాకర్ రావును హిందూపురం సర్కిల్‌కు, తిరుపతి ఆర్వోలో పనిచేస్తున్న ఎం.లక్ష్మయ్యను అనంతపురం-1 సర్కిల్‌కు, ఏ.ఉదయ్‌కుమార్‌ను హిందూపురం సర్కిల్‌కు, బి.సబరేష్‌కుమార్‌ను కళ్యాణదుర్గం సర్కిల్‌కు, కె.పవన్ కుమార్‌ను హిందూపురం సర్కిల్‌కు, ఎం.గౌసియాబేగంను అనంతపురం-1సర్కిల్‌కు, ఎం.సురేంద్రనాథ్‌రెడ్డిను అనంతపురం సర్కిల్-2కు, అనంతపురం సర్కిల్-1లో పనిచేస్తున్న ఎస్.ఈరన్నను ఆదోని సర్కిల్‌కు, గుంతకల్లు సర్కిల్‌లో పనిచేస్తున్న పి.జాకీర్ ఖాన్‌ను కర్నూల్-1 సర్కిల్‌కు, హిందూపురం సర్కిల్‌లో పనిచేస్తున్న పి.బాలాజీను కళ్యాణదుర్గం సర్కిల్‌కు, హిందూపురం సర్కిల్‌లో పనిచేస్తున్న వై.గోవిందును కళ్యాణదుర్గం సర్కిల్‌కు, హిందూపురం సర్కిల్‌లో కె.మోహన్‌బాబును గుంతకల్లుకు, హిందూపురంలో పనిచేస్తున్న డి.నాగసుబ్రమణ్యంను కళ్యాణదుర్గం సర్కిల్‌కు, కళ్యాణదుర్గం సర్కిల్‌లో పనిచేస్తున్న డి.క్రిష్ణను హిందూపురం సర్కిల్‌కు బదిలీ చేశారు. అలాగే పలువురు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు, ఉద్యోగులు శనివారం పాత స్థానాల్లో రిలీవ్ అయ్యి సోమవారం కొత్త స్థానాల్లో జాయిన్ కావాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**మొట్ట మొదటి సారి పాదర్శకంగా బదిలీలు :** చరిత్రలో ఎన్నడులేని విధంగా ఈసారి వాణిజ్య పన్నుల శాఖలో ఈ సారి బదిలీలు పారదర్శకంగా జరిగాయి. ప్రిన్సిపాల్ సెక్రెటరీ పీయూష్ కుమార్ ఆధ్వర్యంలో జేసీలు, డీసీలు,సీటీవోలు,డీఎస్‌టీవోలు, ఏసీటీవోలు, క్రిందస్థాయి ఉద్యోగుల ప్రతిభ ఆధారంగా వారికి గ్రేడింగ్ కేటాయించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పాదర్శకంగా ఆన్‌లైన్‌లోబదిలీలు నిర్వహించారు. ఇంతటిపారదర్శక బదిలీలు వాణిజ్యపన్నులశాఖ చరిత్రలోనే జరగలేదని ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు హర్షంవ్యక్తంచేశారు. అందులో భాగంగానే జేసీ టి.శేషాద్రిని విశాఖపట్నం-2 జేసీగా బదిలీ చేశారని ఆ శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

# ఇది తొలి అడుగు, ఇక నాలుగేళ్లు అభివృద్ధి వైపే ఎమ్మెల్యే

**పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త :**



వృద్ధురాలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే సింధూర

ఇంతవరకు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేసింది తొలి అడుగు మాత్రమేనని ఇక నాలుగేళ్లు పాటు అభివృద్ధి వైపేనని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన అనే కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. వృద్ధులు, గ్రామస్తులు, ఎమ్మెల్యే వెంట ఎంతో ఉత్సాహంగా కలియతిరిగారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సరిగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించి ఆ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సైన్సు పాఠాన్నిబోధించారు. అనంతరం కొట్లపల్లి గ్రామసచివాలయాన్ని సందర్శించి, సచివాలయ సిబ్బంది హాజరుశాతాన్ని, రికార్డులను పరిశీలించారు. హాజరు కాని సిబ్బందికి సెలవు మంజూరు చేశారు.గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా దానిని వెంటనే పరిష్కరించాలని గ్రామ సచివాలయ కార్యదర్శి గణేష్ కు ఆదేశించారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సంక్షేమ పథకాలు సరిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రాచువారిపల్లి గ్రామంలో మండలకన్వీనర్ విజయ్‌కుమార్ తండ్రి వెంకటేష్, ఇటీవల మరణించడంతో ఆయన దశదినకర్మలోపాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి టిడిపి మండల నాయకులు శ్రీరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప బుగ్గపల్లి నాగరాజు, కొట్లపల్లి నాయకులు జగన్, రామయ్య, నాగిరెడ్డి, పెద్దపయ్య, నరసింహప్ప, బత్తలపల్లి మహేష్ రాచువారి పల్లి వెంకటప్ప మాజీ సర్పంచ్ నారాయణస్వామి. కేశవ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో రాంనగర్, నాయక్‌నగర్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తాం

-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా

**అనంతపురం కలెక్టరేట్, జూలై 5 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం నగరంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా వున్న రాంనగర్, మారుతినగర్, నాయక్‌నగర్ రైల్వే లైన్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని మారుతీనగర్‌లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మారుతినగర్ ఫస్ట్ క్రాస్ లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో పాటు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోని కీలకమైన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమిదన్నారు. అందుకే ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. పాఠశాల ప్రారంభం రోజే తల్లికి వందనం ఇచ్చారని, మెగా డిఎస్‌సి, ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు వంటివి చేశామన్నారు. తొలి ఏడాదిలో 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 8.50 లక్షల ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు. 2047కల్లా పేదరికం అన్నది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పట్ల దగ్గుపాటి ఫౌండేషన్ ఫౌండర్, తన కుమార్తె అయిన దగ్గుపాటి అశ్రిత ఆకర్షితులై 25 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ 25 కుటుంబాల బాధ్యత దగ్గుపాటి ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ ఇన్‌చార్జ్ గోళ్ళ సుధాకర్‌నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జేఎల్ మురళీధర్, తలారి ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, రాష్ట్ర కార్యదర్శి, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గద్దం సుబ్రమణ్యం, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, టిడిపి నాయకులు సరిపుటి రమణ, డిష్ నాగరాజు, దలవాయి వెంకటనారాయణ, సుధాకర్‌యాదవ్, సాకే లక్ష్మీనరసింహ, కుంచెపు వెంకటేష్, రాజారావు, సాకే జయప్ప, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్, మోహన్‌కుమార్, సంగా తేజస్విని, నెట్టెం బాలకృష్ణ, మున్వర్, సరళ, వడ్డే భవాని, తాటి మధు, ఇస్మాయిల్, రూపనగుడి రవి రాయల్, ఈడీగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

# కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు సుపరిపాలన

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జులై 5 ప్రభాతవార్త**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన శింగనమల మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గురించి ఇంటింటికీ వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి నిర్వహించిన సమావేశంలో నేరుగా ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల హక్కులను కాలరాశారని, గతంలో పేర్లు మారినా ప్రభుత్వం మారినా సంక్షేమ పథకాలు అందేవి. అయితే జగన్ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. జగన్ నియంత్రిత్వ ధోరణితో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చక్కదిద్దుతూనే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. తల్లికి వందనంతో తల్లులు సంతోషంగా ఉన్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్‌తో మహిళల వంటింటి కష్టాలు తొలగాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పెంపుతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దొరికిందని ఆనందంగా ఉందన్నారు. శింగనమల మండల కేంద్రంలో 47లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 25.3 లక్షలతో గోకులం షెడ్లు, 1.35 లక్షలతో పశువుల తొట్లను నిర్మించామని, అలాగే 20 ఎకరాలకు సంబంధించిన హార్టికల్చరల్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. మరువకొమ్మ వద్ద బ్రిడ్జిని మంజూరు చేశామని, శింగనమల చెరువుకట్టపై ఉన్న కంప చెట్లను తొలగించి వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ చితంబరదొర, గోరంట్ల మారుతినాయుడు, మాసుల్ చంద్రమోహన్, ఆయకట్టు సర్పంచు బోయ సత్యనారాయణ, అనిల్‌కుమార్, ఎంపిడిఓ భాస్కర్, సి.వెంకటేష్, కాయల రమణయాదవ్, చిన్న నాగముని, అట్టె శ్రీనివాసులు, తరిమెల అనిల్ కుమార్, తరిమెల విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**మొదటిపేజీ తరువాయి...** బిటిపి ప్రాజెక్టు పరిస్థితులను తీసుకొస్తూ వచ్చారు. అదే సమయంలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో బిటిపి ప్రాజెక్టు సంబంధించి భూసేకరణ పనులు, కాలువ హద్దులు చూడడం, సర్వేలు జరిపించడం లాంటివి గ్రౌండ్ లెవెల్లో కూడా ఎమ్మెల్యేసురేంద్రబాబు అధికారులు, అనధికారుల ద్వారా ఇటీవలకాలంలో ప్రత్యేకదృష్టి పెడుతూ వచ్చారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయడం శనివారం రోజు లాంఛనంగా బిటిపి కాలువ పనులు పునః ప్రారంభించినట్లు అయ్యింది. ఈ సందర్భంగా ప్రాజెక్టులు, రోడ్లు, ఇతర భారీ నిర్మాణం పనులు చేసిన అనుభవం ఎమ్మెల్యే సురేంద్రబాబు కు ఉండడంతో బీటీపీ కాలవపరులు నిర్ణయించిన గడువులో పూర్తి చేస్తారని, తద్వారా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి తమ ప్రాంతంలోని చెరువులకు నీళ్లు వచ్చి తమ జీవితాల్లో వెలుగు నింపుతారని కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. బీటీపీ కాలువ పనులకు 18 నెలల గడువు... భైరవాణి తిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద ప్రధాన కాలువ పనులను 2025 సంవత్సరం డిసెంబర్ 31వతేదీలాగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ విధించింది. అంటే 18 నెలల కాలంలోనే బీటీపి కాల్వపములను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.. ఇదే సమయంలో బీటీపీ ప్రాజెక్టు కింద లిఫ్టులు, ఇతర మెకానికల్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఉన్నారు. ఇదిలా ఉండగా భైరవని తిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడే పనులు ప్రారంభించారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో 22, 323 ఎకరాలకు సాగునీరు, 114 చెరువులకు నీరూ ఇవ్వాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. బిడిపి ప్రాజెక్టు కింద కాలువలు ఇతర అవసరాల కోసం 1526.93 ఎకరాల భూమి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పుడు వరకు 790 ఎకరాల భూమి సేకరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 736.35 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించగా 128.85 ఎకరాలకు భూసేకరణకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. హంద్రీ నీవా పథకంలో కీలక రిజర్వాయర్ అయిన జీడిపల్లి రిజర్వాయర్ నుంచి భైరవాని తిప్ప ప్రాజెక్టుకు నీరు తీసుకెళ్తూ దారి మధ్యలో చెరువులు నింపాలన్నది ప్రధాన ఉద్దేశం. ఈ పథకం కింద రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోని కళ్యాణ్ దుర్గం, బ్రహ్మసముద్రం, సెట్టూరు,, కుందుర్తి, కంబదూరు మండలాలకు లబ్ధి చేకూరుతుంది.ఇందుకు 3.70 టీఎంసీల నీరు అవసరమవుతుందని , ఈ నీటిని 90 రోజుల్లో 14 ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని మళ్లించి అందులో రెండు టీఎంసీలు బీటీపీ ప్రాజెక్టుకు, మరో 1.7 టీఎంసీల నీటి తో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులను నింపాలనది ప్రధాన ఉద్దేశం. బి టి పి ప్రాజెక్టును 2018 జూన్ 30వ తేదీన దాదాపు 358 కోట్ల రూపాయల ఖర్చుతో ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ వారు టెండర్లు చేసి చేజిక్కించుకొని భూ సేకరణతో పాటు కాలవ పనులు కూడా కొంత చేశారు. కళ్యాణ్ దుర్గంతో పాటు రాయదుర్గం నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది అని అధికారులు అంచనా. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బి టి. పి ప్రాజెక్టు నిర్మాణం పనులు , భూసేకరణకు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఆ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండిపోయింది.. ఈ నేపథ్యంలో గత శాసనసభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి సురేంద్రబాబు గెలవడం, ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నం చేసి బీటీపీ కాలువ పనులు ప్రారంభింపజేయడం తో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం హర్షం వ్యక్తమవుతోంది. బీటీపీ పనులు పునః ప్రారంభం రావడానికి నలుగురు ఎంతో సహకరించారని, వారి కృషి మరువలేనని, ఆ నలుగురిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అనంతపురం అంబికా లక్ష్మీనారాయణ ఉన్నారని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చెబుతుండడం గమనించదగ్గ విషయం.